


విన్నకోట సుశీలాదేవి

అప్సరా ఫ్యాన్సీ ఎంపోరియమ్ ముందు సైకిల్ దిగాడు రాజారావు! సైకిల్ స్టాండువేసి లోపలకు వెళ్ళాడు!

క్రింద ఖరీదైన కార్పెట్లు, పైన ట్యూబులైట్లు, ఫ్యాన్లు. రాజారావుకి అంతటి ఖరీదైన షాపుల్లోకి రావడం ఇష్టంవుండదు! అదీగాక తను కొనే రెండు గాజు గ్లాసులకు ఇక్కడైతే ఏం?

కాని ఇక్కడ సరసమైన ధరలకి ఇస్తారని పక్కింటావిడ ప్రమీలతో చెప్పిందిట! అప్పటి మంచి ప్రమీల ఇక్కడే తీసుకోమని ఒకటే గొడవ!

ఆ పక్కింటావిడ ఎలా చెప్పిందో గానీ ప్రమీల కనుక ఈ షాపునీ, ఈ ఆర్భాటాన్నీ చూపిందంటే ఖచ్చితంగా ఇక్కడికి రావద్దనే అంటుంది.

ఈసారి ప్రమీలని వెంటబెట్టుకొని వస్తే సరి...

"ఏం కావాలి సార్!"

ఆ మాట విని ఉలిక్కిపడి— "గ్లాసులు గాజుగ్లాసులు!" అనడిగాడు రాజారావు!

కుర్రాడు గ్లాసుల దొంతర్లు తీసుకొచ్చి రాజారావు ముందు పేర్చాడు!

రాజారావు వాటి ధరలు అడుగుతూ తక్కువధరలో మంచిగ్లాసులు వస్తాయేమో నని చూస్తున్నాడు!

ఇంతలో,

"రండమ్మా! రండి!"

అంటూ షాపు యజమాని ఎవర్నో ఆహ్వానిస్తుండటం విని రాజారావు తల తిప్పి చూశాడు!

అతని కళ్ళు చెదిరిపోయాయి!

అప్పుడే కారు దిగి మెల్లగా మెట్లెక్కి వస్తోంది ఒక అపురూప సౌందర్యవతి!

ఆవిడ షాపులోకి రాగానే ఒక్కసారి కోటితారలు వెలిగినట్లయింది! అందరూ దిగ్భ్రాంతిగా ఆమెవేపే చూస్తున్నారు!

ఆవిడ సరాసరి వచ్చి రాజారావు ప్రక్కనే నిలబడింది. రాజారావు ఖంగారుపడిపోయాడు.

షాపు యజమాని ఆవిడ దగ్గరికి పరిగెట్టుకు వచ్చి—

"ఏం కావాలమ్మా?" అనడిగాడు వినయంగా.

"మంచి డిన్నర్ ప్లేట్లు కావాలి" అంది.

"అలాగేనమ్మా" అని "చూపించరా" అని కుర్రాళ్ళకు పురమాయించాడు.

కుర్రాళ్ళు గబగబా రకరకాల ప్లేట్లు చూపించసాగారు.

ఆవిడ వాటిని పరిశీలిస్తోంది.

రాజారావు ఆమెవేపు ఓరగా చూశాడు.

ఆమెకి దాదాపు పాతికేళ్ళ వయసుంటుంది. గులాబీ రంగు శరీరం. జరీ పని చేసిన ఆలివ్ గ్రీన్ ఫారిన్ నైలెక్స్ చీర, గ్రీన్ స్లీవ్‌లెస్ బ్లౌజు, పెద్ద ముడి, మెడలో ముత్యాలదండ, ఎడమ చేతిలో హ్యాండ్‌బ్యాగ్, పైన మడతవేసి గులాబీరంగు స్వెట్టర్, ఆమె శరీరంమీద నుండి వస్తున్న పరిమళం పరిసరాల్ని మత్తెక్కిస్తోంది!

అంత అందమైన స్త్రీని చూడడం అదే ప్రథమం రాజారావుకి, అందులోనూ అంత దగ్గరగా! ఆ అందాన్ని తనివితీరా చూడాలని వుంది. కాని సభ్యత అడ్డు వస్తోంది.

"ఏవండీ! వీటిలో ఏవి బాగున్నాయంటారూ?" రాజారావు వేపు చూసి అడిగింది.

ఆ మాటకి రాజారావు తడబడిపోయాడు.

తననేనా అడిగింది. అనుమానంగా చుట్టూ చూశాడు. ఆవిడ ప్రక్కనతనుకెవరూ లేరు.

"మిమ్మల్నే!" అంటూ నవ్వింది చిన్నగా.

"నన్నేనా! ఆ... ఇవిగో... ఇవి బాగున్నాయండి!" అంటూ తెగ కంగారుపడిపోతు చేతికి వచ్చింది చూపించాడు.

ఆవిడ రాజారావు చెప్పినవే ప్యాక్ చేయించుకుని వెళ్ళింది.

రాజారావు వెనక్కి తిరిగి చూశాడు.

ఆవిడ ఒయ్యారంగా నడుచుకుంటూ వెళ్ళి కారులో కూర్చుంది.

కారు కదిలిపోయింది.

షాపంతా ఒక్కసారి చీకటయినట్లనిపించింది.

రాజారావుకి ఎందుకో చెప్పరాని దిగులు కలిగింది. చేతికందిన గ్లాసుల్ని ప్యాక్ చేయించుకుని బయటికి వచ్చాడు.

నేలమీద కారు గుర్తులు కన్పించాయి.

అటువంటి సౌందర్యవతి ప్రక్కనకూర్చుని ఆ అందమైన కారులో వెడుతుంటే అంతకంటే అదృష్టం ఏం వుంటుంది.

బరువుగా నిట్టూరుస్తూ సైకిలు తీసుకుని ఇంటికి వచ్చాడు. వరండాలో సైకిలు పెట్టి స్టాండు వేశాడు.

ఆ చప్పుడు విని ప్రమీల తలుపు తీసింది.

రాజారావు లోపలికొచ్చాడు. చెప్పులు మూలగా విడిచి కుర్చీలో కూర్చున్నాడు.

ప్రమీల ఒకచేత్తో మంచినీళ్ళు, ఒకచేత్తో కాఫీగ్లాసు పుచ్చుకుని వచ్చింది.

"తీసుకోండి !"

రాజారావు తలెత్తి ప్రమీలవేపు చూశాడు. ప్రమీల నల్లగా, కొద్దిగా లావుగా వుంటుంది. రాజారావు మనస్సులో ఆ యువతి మెదిలింది.

ఈ ప్రమీలని తనెలా చేసుకోగలిగాడు ? తన భార్య ఇంత అనాకారని ఆవిడకి తెలిస్తే ఆవిడ ఏమనుకునేది.

కాఫీగ్లాసు అందుకున్నాడు. ప్రమీలముఖం లోకి చూడలేక తలదించుకుని మెల్లగా కాఫీ త్రాగసాగాడు.

"ఏమండి మీస్వెట్టరు సగంపూర్తయింది. బాగుందా ?" ప్రక్కస్టూలుమీద పడేసిన స్వెట్టరుని తీసి అతనికి చూపించింది.

రాజారావు మాట్లాడలేదు.

ఆ క్షణంలో ఆ యువతి చేతి మీద వేసుకున్న స్వెట్టరు గుర్తుకువచ్చింది.

రాజారావు గ్లాసు ఖాళీచేసి క్రింద పెట్టాడు.

"ఏమండీ ! ఇవ్వాళ మన తోటకూర మొక్కలు వచ్చాయండీ !" ఉత్సాహంగా చెప్పింది ప్రమీల.

కాని ఆ వార్త రాజారావులో ఎటువంటి చలనమూ కలిగించలేదు.

ఇదే మరోకప్పుడైతే ఈవార్త విని చాలా సంతోషించేవాడు. ఒక విధంగా చెప్పాలంటే గింజలు పెట్టి, రోజూ వాటికి నీళ్లు పోసింది అతడే!

"ఆ కీర్తి అంతా మీదేనండోయ్!" అంది ప్రమీల నవ్వుతూ.

రాజారావు అప్పటికీ మాట్లాడలేదు. ఇవ్వాళ్టా ఏదో పెద్ద ఘోరం చేసినట్లు బాధపడ్డాడు.

అదీకాక ఇందాకట్నించీ అతని మనస్సుని తొలుస్తున్న ప్రశ్నకి సమాధానం యిప్పుడు హఠాత్తుగా స్ఫురించింది.

ఆ షాపులో అందరుండగా ఆమె తన ప్రక్కనే వచ్చి ఎందుకు నిలబడింది!

నిలబడ్డమే కాకుండా తనని సలహా కూడా అడిగింది. ఎందుకని!

తను చాలా ప్రత్యేకంగా కన్పించివుంటాడు. తన అందం పర్సనాలిటీ ఆవిడ్ని ఆకర్షించి వుంటాయి. అసలు తను కార్లల్లో తిరిగి, మేడల్లో ఉండతగ్గవాడు.

ఈ చాలీచాలని జీతం, ఈ నల్లటి భార్య ఇదికాదు తన జీవితం.

"ఏమండీ ! లేచి స్నానం చేసి రండి. వడ్డిస్తున్నాను."

ప్రమీల వంటింట్లోంచి కేకపెట్టింది.

రాజారావు స్నానంచేసి టేబిల్ ముందు కుర్చీలో కూర్చున్నాడు.

ప్రమీల కంచంలో కూరలు వేసింది. వేస్తూ కూరలమ్మి దగ్గర ఆ కూరలు ఎంత చవగ్గా కొన్నదో, ఎన్నిడబ్బులు మిగిలాయో చెప్తోంది.

రాజారావు ఆ మాటలు వినడంలేదు.

"ఆ వు నూ ! నాకు తెలీకడుగుతాను. గ్లాసులు రెండు తెమ్మంటే అన్ని తెచ్చా రెందుకు? మీకుబొత్తిగా పొదుపు తెలీదండీ."

ప్రమీల గొంతులోని క ర కు ద నం రాజారావుకి చికాకు కలిగించింది.

ఆ యువతి గొంతు ఎంత తియ్యగా వుంది !

చారు వడ్డిస్తున్న ప్రమీల చేతులవేపు చూశాడు. మోటుగా, అసహ్యంగా వున్నాయి.

ఆ యువతి చేతులు ఎంతో సున్నితంగా



# సముద్రం అట్టడుగు నుండి నూనె

కాస్పియన్ సముద్రం నూనె, సహజవాయువులకు కాణాచి. ఈ సముద్రం లోపల వివిధ లోతుల్లో వందకు పైగా నూనె, సహజవాయువు నిధులు వున్నాయి. సోవియట్ నూతన కట్టడం 'షెల్ఫ్-' మూలంగా సముద్రంలో 200 మీటర్ల లోతున గూడా నూనె అన్వేషించడానికి వీలు కలిగింది. ఈ వేదికనుండి డజనుకు పైగా నూనె బావుల త్రవ్వకం సాధ్యమైంది.

సోవియట్ యూనియన్‌లో సముద్రం నుండి నూనెను వెలికి తీయడానికి సంబంధించి శతాబ్దన్నర చరిత్ర వుంది. అజర్‌బైజాన్ రాజధానీ నగరం బాకూలో 1824లో సముద్రతీరంలో నూనె బావులు త్రవ్వబడినాయి. ఈ శతాబ్ది ఆరంభంలో సముద్రంలో మొదటిసారిగా రిగ్గులు ప్రత్యక్షమైనాయి. ఈ రిగ్గులు కలపతో చేయబడి,తొలుత క్షరవేదికలపై అమర్చబడి, పిమ్మట అగాధజలాలలోకి దింపబడినాయి. అగాధ జలం నుండి నూనెను వెలికి తీయడానికి ఆధునిక యంత్రాలు, సాంకేతిక విజ్ఞానం వీలు కల్పిస్తూ వుంది. నూనె రిగ్గులు సముద్రంలో జలాలలో అట్టడుగునకు చొచ్చుకపోతున్నాయి. నేడు సముద్ర మధ్యంలో ఒక నగరానికి నగరమే వెలిసింది.

అజర్ బైజాన్ తీరంలో దీవుల నుండి తుర్క్‌మేనియా తీరం వరకూ ఉక్కు గొలుసును వేయాలన్న నూనె నిపుణుల కల నిజం అవుతూ వుంది. దీని క్రిందగల అగాధ జలంలో నూతనంగా నూనె క్షేత్రాలు కనుగొనబడ్డాయి.

కాంటినెంటల్ షెల్ఫ్‌లోని సహజసంపదల అభివృద్ధికి ఆసక్తిగల, అనేక దేశాలతో సోవియట్ యూనియన్ సహకారం నెరుపుతూ వుంది. 'పెట్రో బాల్టిక్' కార్యక్రమాన్ని అనుసరించి పోలిష్ షెల్ఫ్‌లో జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, సోవియట్ యూనియన్ కలిసి పనిచేస్తున్నాయి. సఖాలిన్ షెల్ఫ్‌లో నూనె అన్వేషణకు జపాన్ సంస్థ 'సెడెకో'తో ఒప్పందం కుదిరింది. ఈ కృషి ముమ్మరంగా సాగుతూ వుంది. ఫ్రాన్సు, జపాన్, ఫిన్‌లాండ్ తదితర దేశాలతో సైతం సోవియట్ యూనియన్‌కు ఒప్పందాలు వున్నాయి.

# మనిషి-మనసు

అందంగా వున్నాయి. ఒక్కసారి ఆ చేతుల్ని స్పృశిస్తే ఎంత బాగుంటుంది. కాని తన కంత అదృష్టమా?

రాజారావు కంచంలో చెయ్యి కడిగేసుకుని లేచి వెళ్ళిపోయాడు.

ప్రమీల అతనివేపు తెల్లబోయి చూసింది.

రాజారావు సరాసరి గదిలోకివెళ్ళి మంచం మీద పడుకున్నాడు.

ఆ యువతి రేపుకూడా కన్పిస్తే ఎంత బాగుండును. ఆమెకు పెళ్ళయిందో లేదో! బహుశ అయివుండదు. ఆమెను తను పెళ్ళి చేసుకుంటే! కాని ప్రమీలని ఏం చెయ్యాలి? ఆఁ ఏదోవంకన విడాకులిస్తే సరి.

క్షణంలో అతని ఆలోచనలు ఎంతో దూరం వెళ్ళాయి.

ప్రమీల మంచినీళ్ళతో మరచెంబు తీసుకొచ్చి టేబిల్‌పై పెట్టింది. తిరిగి వంటింట్లోకి వెడ్తూ—

''ఏవండోయ్! ఇవ్వాళ శేఖరం గారు వచ్చారండీ!'' అని అంది.

ఆ మాటల్తో రాజారావు వులిక్కిపడ్డట్టయ్యాడు. శేఖరం, తన ఫ్రెండు...... లక్షాధికారి.

అతడికి ప్రమీలంటే చాలా అభిమానం. ఎప్పుడూ తనతో అంటుంటాడు.

''ప్రమీల లాటి భార్య లభించడం నీ అదృష్టంరా!'' అని.

వచ్చినప్పుడల్లా ప్రమీల కోసం పువ్వులో, స్వీట్సో, పళ్ళో ఏదో ఒకటి తెస్తుంటాడు.

శేఖరం తన కంటే చాలా అందంగా వుంటాడు. ఖరీదైన బట్టలు వేస్తాడు. కార్లో తప్ప కింద అడుగు పెట్టడు.

ప్రమీలతో మాట్లాడుతూ ఒక్కొక్కసారి ప్రక్కన తను వున్నదికూడా గుర్తించడు.

శేఖరం మాటలు, అతని ప్రవర్తన తనకు కంపరం కలిగిస్తాయి.

తన ఎదురుగానే ప్రమీలకి కానుకలివ్వడం మాట్లాడటం...

ఎంత ఫ్రెండయినా తను సహించలేక పోయాడు.

అందుకే ఈ మధ్య అతనితో మాట్లాడ్డం తగ్గించాడు కూడా.

ఇవ్వాళ ఎందుకొచ్చాడో?

హఠాత్తుగా అన్పించింది.

ప్రమీల కూడా అతన్ని అభిమానిస్తోం దేమో! ఆ ఆలోచనే భరించలేకపోయాడు.

పైన ఫ్యాను తిరుగుతున్నా రాజారావుకి చెమటలు పట్టాయి.

ప్రమీలవచ్చి రాజారావు మంచం మీద ప్రక్కన కూర్చుంది

రాజారావు నుదుటిమీద చెయ్యి వేసి

''ఏవండీ! ఒంట్లో బాగాలేదా, సరిగ్గా భోజనం కూడా చెయ్యలేదు'' అని అడుగుతోంది.

''ఈ గ్లాసుడు పాలయినా త్రాగండి'' అంటూ గ్లాసు నోటి కందించింది.

రాజారావు గటగటా త్రాగేశాడు

ప్రమీల తన కొంగుతో అతని ముఖం తుడిచింది.

''ఏవండీ ఒక విషయం చెప్పనా! మీకు కోపం వస్తుందేమో'' మెల్లగా అంటోంది.

రాజారావు గుండె దడదడ లాడింది. ఏం చెప్తుంది.

శేఖరం అంటే తన కిష్టమంటుందా! అతన్ని విడిచి వుండలేనంటుందా!

రాజారావు శరీరం సన్నగా కంపిస్తోంది.

''శేఖరం గారిని ఇక మనింటికి రావద్దని చెప్పేశానండీ. మీ ఫ్రెండుని అలాఅన్నందుకు మీరేమనుకున్నాసరే! అబ్బ, ఆ మాటలు, చూపులు చూస్తోంటే ఒళ్ళు మండుతుంది. ఎంత డబ్బు, అందం వుంటేమాత్రం ...''

ప్రమీల ఏదేదో చెప్తోంది.

రాజారావు హాయిగా నిట్టూర్చాడు. గుండెలమీద నుంచి పెద్దబరువు దింపినట్లుయింది. మనస్సు, శరీరం ఆనందంతో పొంగి పోయాయి.

ప్రమీలచేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

ఇప్పుడు ఆ చేయి ఎంతో అందంగా కన్పించింది.

ఆ చేతిని పెదవుల దగ్గర వుంచుకుని చిన్నగా ముద్దు పెట్టుకున్నాడు రాజారావు.